# బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## ● అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్

**నవతెలంగాణ-కొండపాక**

ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండి బ్యాంకులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. కొండపాకలో ఆర్థికపరమైన చేరికలు పలు అంశా లపై అవగాహన కార్యక్రమం బ్యాంకు అధికారులతో సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బ్యాంకు ఖాతా ఉంటేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఎలాంటి రుణాలు కావాలన్నా ప్రభుత్వ బ్యాంకుల నుంచే పొందాలని.. ప్రైవేటు బ్యాంకుల వద్దకు వెళ్లి ఇబ్బం దులు పడవద్దన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన లో బీమా చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఉచిత



బీమా సౌకర్యం ఉందని, వారికి అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని ఓటిపి లింకు లాంటి వాటిని షేర్ చేయకూడదన్నారు. ఏదైనా ఆన్లైన్ మోసం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. యూనియన్ బ్యాంక్ ఏజిఎం రితీష్ పటేల్, డీసీసీబీ సీఈఓ శ్రీనివాస్ పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.